దోమలు

'దొక్క చింపుతా కొడక! పడుకోప్పా' — దోమలు పట్టి పీకుతావుంటే—పిర్ర గిల్లినట్టరే ఎవిగా గీపెడతావున్న బుడ్డాడ్ని గదమాయిస్తూ, బుజంమీదో పోటు పొడిసిన మగదోమని ఎడం చేత్తో పొట్మనొక్కటిచ్చి హత్య చేశాడచ్చాలు. 'పట్టు పట్మని మజ్జాన్నం నుంచి కుండల్తో పోసినట్టిదిగా వర్సం కుర్సి గుంటలు నిండటమేంటి, వాసనగొట్టే అందులోంచి ఈగల్దోమలు పాపం పెరిగినట్టు పుట్టుకు రావటమేంటి దొరికినాడ్ని దొరికినట్టు పీకి పాకాన పెడతం మొదలెడతమేందేకదమ్మున సాగి పొచ్చాయ్ నాసామిరంగ. దోమలు పీడిచ్చి రక్కి నిద్రబట్టక బుడ్డలండీ కొడుకు ఏక ఏడుపు చెవుల్లు బూరూదినట్టు. పగలల్లా రిచ్చాదొక్కి కునుకు దీద్దామని రెప్పలు మూత్తే ఏం లాబం? నిద్రబట్టనిత్తేగా.' అంటూ ఇదవుతున్న అచ్చాల్ని 'ఇదుగో నిన్నె ఇనబట్టంలా? చెవుల్లో చెట్లు పెంచావా?' అని రబాయించింది దర్మపత్ని దాలమ్మ గుడిసిలోపల్నుంచి.

'ఏంటో? మహాజోరు మీదున్నట్టుంది. తొక్కుతా నేంటనుకున్నావో?' పౌరుసంగా అన్నాను.

'ఏంటి?' రోసంగా దాలమ్మ రెట్టిచ్చగా —

'పంగ బద్దలుగొట్టి, తొక్కినారలాగుతానే తప్పదు ...'

'నువ్వా? నువ్వే! ఇక — కాలు చేతులు జట్టు పోలుగాడిలాగ ఆడించి రిచ్చాదొక్కాల. వూరోళ్ళంతా తిర్నాలంటా మజ్జాన వనగా ముచ్చటగా ఎల్లినారు. మంచీ పెడ్డా, అచ్చటా ముచ్చటా, సంతోసం పవ బాగ్యం ఏవీ లేదుగాని తొక్కుతాడంట — రిక్స అని జాడించింది దాలమ్మ పళ్ళు పటపటా్లాడిచ్చి.

'ఐయితే ఇంతకీ నువ్వనేదేంటే? ఆఁ?'

తననేదేంటో దాలమ్మ చెప్పబోయేలోగా 'వదినా! వదినా' అంటూ వచ్చింది పక్కగుడిసె పున్నమ్మ

'ఏంటే పున్నమ్మా?'

'బోయినాలయినియ్యా?'

'ఆఁ. అయ్నాయి గనకే నోటంట మాటొచ్చి యవారం మొదలెట్టాడు నీయన్న' అంటూ—జబ్బ మీద కరిచిన జాతి దోమని గట్టిగా గుద్దింది. ఆ దోమ నెత్తురుగక్కి పచ్చడయిపోగా 'మీ బోయినాలో?' అనగా — 'మా బోయినాలా! ఏముడుగుతావోదినా?' అని పున్నమ్మ రాగాలు దీయగా, కళ్ళప్పగించచ్చాలూ, చెవులప్పగించి దాలమ్మా వుండిపోగా, రాగాలాపి —

'మా ఇంటో మూడురోజుల్నించి ఎద్దా యాగం. నుత్తకీ, మాయనకీ పడిచావటంలేదు.' అంది పున్నమ్మ.

'ఏ!?'

'ఏం చెప్పమంటా? తాగొచ్చి నీయన్న — అదే — మాయాయిన ఒకటే గొడవ. నా వంటిని నలగని కండా, ఇరగని బొవికా లేదు. ఏ రోజూ నా ఈపు రాండోలు మోతేగదా. ఇజ్జాసి వూర్కోలేక ముసల్ది అడిగింది—'ఒరే రావన్నా! ఆడగూతుర్నట్టా కార్నం లేకుండా తన్నగూడదురా. అది కన్నీరెటిటే ఇంటికి మంచిదికాదు' అని మంచిగా చెప్పింది. అమట్ను ఇంతెత్తు నెగిరి — 'ముసలి ముండా నాకు దెలీదనుకున్నావా? ఆ రోజుల్లు మా నాన్న నిన్ను గొట్టటం నాకు దెలీదా? నాకు నీతులు చెవుతాది?' అంటూ తగులుకున్నాడు. 'ఈ వంశానికీ తాగుడు నయ్యంలాగ పట్టుకుందిరా. అది పట్టేగద నీ తాత, నీ నాన్న — ఇప్పుడు నువ్వు ఇట్టా అయ్యారు' అని జాడిచ్చిందా — అప్పుడు తిక్కరేగి క్రరుమ్మకుని ముసలమ్మమీద కెగబడ్డాడా — అప్పటి నుంచీ ఎడ మొగం పెడమొగమై సాదిమ్మకుంటున్నారా — అది రేగిరేగి ఇవాళ పెద్దగా అయి — ఆయనటు రిక్స దొక్కటానికి పోగానే — ముసలామె ఇట్టా బయల్దేరింది ...'

'ఎట్టా? ఎక్కడకీ?!'

'చెప్తన్నా. చెప్తన్నా. ఇకాదు నాకు కొడుగ్గాదు. నేనాడికి తల్లినిగాను. పేగు బంధం తెంపుకున్నా. తిరణాలకి బోయి — అక్కడ్నుంచి నా కూతుర్దగ్గర కెల్తా. నా మురుగులు దానికే ఇత్తా అంటూ — ఆ అడంగిరేకల అంజయ్య తిర్నాల కెల్తావుంటే ఆడెమ్మట పోయింది. పోగా, ఈఏళ ఇంటికి తిరిగొచ్చి ఏదీ? ముసల్ది ఏదే అని ఆయన ఆరా తీయగా — వున్నదున్నట్టు చెప్పా. అప్పుడా కో మంతా నా మీద చూపించి, నా ఈపు ఇమాన మోతమోగిచ్చి — ఆ ముసల్దాన్ని చంపుతానని శపద చేసి బాణాకర్ర తీసుకుని చీకట్లో పడిపోయాడ ఆదే ఇదిగా.'

'దెబ్బలు బాగా తగిల్నియా?'

'దెబ్బలా? నా బొందా? అయన్నీ నా కలవాటే గదా. మా యాడబిడ్డ మొగుడూ తగినోడుగాడు. ఆడూ ఈడూ తాగిన మైకంలో ఆ మురుగుల కోసం ఆ ముసల్దాన్ని చంపుతారో లేక ఒకళ్నొకళ్

పాలడుగు వెంకటేశ్వరరావు

చంపుకుంటారో అని గదా నా బాధ—నేనేం జేతును దేవుడో! ఇట్టావుంటే నా గురించడుగుతావేంటే?'

'అయితే ఇప్పుడు మమల్నేం జెయమంటావే పున్నమ్మా ?' అనీచ్చాలనగా —

'ఏం జెయ్యనని మెల్లిగా అంటావేమిరా అన్నయ్యా ! నలుగుర్నీ ఏసుకుని ఎల్ళి సమాధానం జేసి ఆ ముసల్దాన్నీ, నీ బావమరిదినీ జాగర్తగా పట్టుకురా ఎట్టాగయినాసరే.' అంది పున్నమ్మ.

'ఇంకా పడిశెంలాగ ఈ జల్లు వదల్నేదు. ఈ వానలో ఈ చీకట్లో ఆ తాగుబోతుముండా కొడుకుల్దగ్గరకి ఏ ఇదిని ఎల్లమంటావే ?' అని అచ్చాలు అనగా — 'ఆడకూతురు ఆ ఇదిని గోష పెడతావుంటే దోమయినా కుట్టనట్టు ఎలాగెలాగ వుంటావయ్యా ? పో. లాంతరు దీసుకుపో. కట్టా లెవరికొచ్చినా ఒకటే. ఇయాలిది. రేపు నేనూ' అని దాలిమ్మ సపోర్టు ఇవ్వగా —

'ఏంటే ? నేనొక్కడ్నే పోనా ?' అని లబలబ మన్నాడచ్చాలు కోపంగా చేతులూపి.

'ఒకడివిగాపోతే నలుగుర్నేసుకుపో. వున్నారుగా పేకాట జతగాళ్ళు. రాగిజాట్టు రంగయ్యా, బూసి మొగుడు బసవయ్యా వగయిరాలూ, పోయిరా.' అని దాలమ్మ పట్టుబట్టింది. బొడ్లో ముడేసుకుని వున్న పేకముక్కల్ని తడునుకుంటూ — 'సరేనే. ఆడకూతుళ్ళు అంటన్నారు గనకా ఆ రత్తాలితాన్నాస టానికి నే నెళ్తా. తప్పకుండా వెళ్తా. కాని యమచలిగా వుందెట్టాగే వున్నమ్మా ? చిల్లర డబ్బులుంటే చూడు' అని అచ్చాలు అడగ్గా — 'అంతకంటేనా ? ఇదిగో' అంటూ కొంగున ముడేసిన ఐదు రూపాయల నోటుని అందించింది పున్నమ్మ ఆడికి.

బుడ్డోడ్ని దాలమ్మకిచ్చి, లాంతరూ, కర్రా, తాటాగ్గొడుగూ దీసుకుని బయటపడ్డాడు అచ్చాలు. గుడిసెల్లో తొంగున్న రంగయ్యని, బసవయ్యని, ఈరయ్యని లేపి పిలిచి — 'రండిరా నాయాళ్ళలారా' అన్నాడు.

'ఏంటిరో అచ్చాలుగా ఏంటి కతా ?' అని వాళ్ళడగ్గా — 'పెద్ద కతేవుందిలే రండిరా, రండిమరి' అని ఆళ్ళని తోలుకునిపోయి — ఆ తాగుబోతు రాముడుగాడి వైనం తెలియజెప్పాడు. చెప్పి — 'ఈ తాగుమోతెదవల్తో ఇదే గొడవరా. వూరికే దూకుతారు. తలకాయలెగిరిపోతయ్యి, రక్తం వరదగా కారుతుంది. ఒక ఎదవపని చెయ్యటానికి అంత కష్టంగాదు. ఒక మంచిపని చెయ్యాలంటేనే మన్లాటి పెద్దమనుషులం చేతులు చేతులు కలిపి నిలబడాలి' అని గట్టిగా అన్నాడు.

'అయితే ఇపుడు నిద్ర మానుకుని మనమేం జెయ్యాల్రా ఎనవా ?' అన్న గర్జన రాగా—

'మనం తక్షణం ఆ ముసల్దాన్ని రక్షించాలి. లేపోతే ముసల్ది చచ్చిపోతుంది. ఆ ముసల్ది పోగా — మురుగులూ పోతాయి. నా కళ్ళతో చూశా. ఎండి మురుగులు. ఎండిమురుగుల్రా నాయాళ్ళల్లారా.'

'ఓరి దొంగనాడ్డికొడక ! ఓరొరె అచ్చాలుగా !'

'మనందర్దీ ఆ జాతేగదర. అందువల్ల తిట్టు మరేం ఫర్లా' అని కులాసాగ నవ్వి, ఆ తిట్టినవాడి చెవిలో నోరుపెట్టి గుసగుసమన్నాడచ్చాలు. ఆడు పక్కవాడిదీ, ఆడింకోడిదీ చెవులు కొరగ్గా అందరి మొకాలూ ఇంతయ్యాయి. విచ్చుకున్నాయి బూరల్లాగ.

'పదండి పదండెహె ! పాపం ముసల్దేమయి పోద్దో. మనలాంటి పెద్దమనుసులు ఇటువంటి ఎవారాల్లో పూనుకోవాలి. కాదంటే మర్యేదకాదు.' అంటూ కిచకిచలాడ్తూ కోతుల్లాగ అచ్చాల్ననుస రించగా — ధైర్యంగా సాగిపోయి వూరుబయటి కొచ్చారు.

చిమ్మచీకటిగా వుంది. కన్ను పొడుసుకున్నా కనపట్టంలేదు. గుడ్డిలాంతరు ఎలుగులో బురదని లసలసమని తొక్కుకుంటా దోమల్ని, ఈగల్ని, ఈలవురుగుల్ని దాటుకుంటా ఆళ్ళు సాగిపోయే ఆ క్షణంలోనే — వాళ్ళకి చెరువుగట్టునున్న కల్లుపాక కనపడింది — నల్లగా, రంజుగా. సరిగ్గా అప్పుడు పొరుగూర్లో — చేపలపులుసుతో చెల్లిలు పెట్టిన అన్నం పూటుగా దిని బ్రేవుమని తేన్చాడు రామన్న. త్రేన్చి సకిలిచ్చి చుట్ట ముట్టించాడు. అప్పటినాకా అదేపనిగా నీతులు నూరిపోస్తావుంది తోడబుట్టిన ఆడబడుచు. ముసల్ది ముక్కు చీదుకుంటా వుంది. అల్లుడంతా వింటావున్నాడు.

'తప్పేనే. తప్పేనన్నాగా.' అన్నాడు రామన్న సిగ్గుతో చితికిపోతా.

'అట్టా అంటేగాదు. అమ్మనూ జడు. అమ్మంటే ఎవరు ? దేవత. ఆ దేవతని బాధపెట్టి వదిన్ని అట్టా ఇంసబెట్టి — నువు ఏం సాదించేటట్టురా ? అసలు మా ఆడగూతుళ్ళకి ఈ శిక్ష ఎందుకురా ? ఎందుకంట ? చెప్పరా అన్నయ్యా. చెప్పు.'

రామన్న తల నేలాడేసాడు.

త్వరలో

రాగబంధితులు

సీరియల్ నవల

ప్రారంభం !

కార్టూనిస్టులకు సూచనలు !

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితం మీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి. ★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్‌మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరు గల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది — దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీ గాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది — పరిశీలనకి ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం —

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

— సం॥

దోమలు

'ఇన్నాళ్ళూ నీ బావ అట్టా అయాడని ఇదయిపోయాను. ఇప్పుడునువ్వూ మొదలుపెట్టావన్న మాట. ఆయన మారిపోయి మంచాడయాడని మురిసానా ? నీ సంగతి ఇలాగయిందని తెల్సింది — ఇంక ఎందుకురా తమ్ముడూ మేమెందుకు ? మా బతుకులెందుకు ? ఛీ.'

'చెల్లిలా ! నాది తప్పేనే. చంపలు వేసుకుంటా. ఇకనుంచి అమ్మని పువ్వుల్లో పెట్టి మానుకుంటా. అమ్మర్దేన్ని గివాగ్ననీ,వదిన్ని ప్రేమగా మానుకుంటా. చెయ్యెత్తితే ఒట్టు. నేను మంచివాడ్నని నీచేతే అనిపిస్తా. తాగుడు గీగుడు మానేత్తా. నిజం. ఒట్టు' అని మొత్తుకుని చెల్లెలికి మాటిచ్చి — పొలిమేరదాకా బావ వచ్చి సాగనంపగా—వస్తానన్జెప్పి— ముసల్దాన్ని ప్రేమగా చేత్తో పట్టుకుని మెల్లిగా నడిపించుకుంటూ ముందుకి సాగాడు రామన్న.

వర్షం మళ్ళీ మొదలయింది. దారినిండా రాళ్ళూ ముళ్ళూ. ముసల్దాన్ని బుజంమీద వేసుకుని బురదలో భారంగా అడుగులు వేసాడు. చమటలు కారి వీపు తడిసింది.

'ఈ బురదలో నీచేత మోయించుకుంటన్నా నా కొడుకా ?' ముసలమ్మ లబలబలాడింది. రామన్నకి నవ్వు వచ్చింది. అంతా చేతులారా చేసుకున్నదేగద. కార్నం పార్నం లేకుండానే తను పొన్నమ్మని చెయి చేసుకోటం, అది లబలబలాడటం, అదేంపనని ముసల్ది అడ్డం పడటం, తను రంకెలు వేయటం, గొడవలూ! కావాల్సని కొనితెచ్చుకున్నదే గదా ఈ సంత !

రామన్న రొప్పాడు. అసలే బుఃడ. ఆపయిన ముసల్దాని బరువు. చీకటి. వాన. ఆయాసం. ఆపయిన కాళ్ళనిండా ముళ్ళు. రాళ్ళు చేసిన పుళ్ళు. మా బాగ అయింది గద !

చివరికి ఊరు దగ్గరపడింది. చెరువు కట్ట ఎక్కాడు రామన్న. అది దిగితే ఎంతా! నాలుగంగలు.

ఒసలస అడుగులు పడ్డాయి. అంత దూరాన గుడ్డిలాంతరు. ఎవరివో మాటలు. కాసేపటికి ఆ మాటలు దగ్గర పడ్డాయి. వాళ్ళు తూలుతూ పేల్తున్నారు.

'ఎవ్రురా అది ?'

'ఆగరా.'

రామన్న ఆగాడు.

'ఎవరంటే మాటాడవేరా పందిలాగా ? అ !'

'నేను', రామన్నని.'

'నువ్వేనా. తాగుబోతు రామన్నగాడివేనా ? ఏమిరా, ఏం చేశ్నావా ? ఏదీ మునల్ది ? ముసల్దాని చేతి ఎండి మురుగులెయ్యిరా?' గవ్వన వాసనొచ్చింది. నలుగురూ పూటుగా తాగివున్నారు. తూల్తున్నారు. బురదని కసపిస తొక్కుతున్నారు.

'రామిగా! ఒరేయ్. పుచ్చి పగుల్తాందిరా. తీయ్ ఆ మురుగుల్తీసిటెయ్యి.' ఆ నలుగురూ మీదికి ఎగబడ్డారు. రామన్న అటు ఇటు చూసాడు. చేతులోవున్న కర్రని తిప్పాడు — గిరిగిరా.

'ఫట్' మంది. లాంతరు పగిలి దీపం ఆరిపోయింది. చటుక్కున వెనక్కి తిరిగి చెట్టుచాటుకి పరుగెత్తాడు. ముసలమ్మ వీపుమీదే వేలాడుతూ వుంది. కాటుకంటే కటికి చీకట్లో కర్రలు లేచాయి. పటపట. ధనధన. బూతులు, రాగాలు, కసపిస గోల.

'అయ్యో.'

'అమ్మో.'

'చచ్చారో.'

'అబ్బా. నా బుర్ర బద్దలయిందిరో అచ్చాయిగో. చంపేవురా నన్ను.'

గుడిసెవద్ద ముసలమ్మని దింపి కాళ్ళ, చేతులు కడుక్కుంటున్నాడు రామన్న. పొన్నమ్మా, ఆ వెనకే దాలమ్మా పరుగెత్తుకుని వచ్చారు. దోమలు జయ్యిని లేచాయి. చేతులమీద వాలి పీకాయి. ఛట్పట్మని చరిచి వాట్నిచంపాడు రామన్న. తాగుడు లాంటి అలవాట్లు ఇట్టాగె ప్రాణాన్ని కొరికి రక్తాన్ని పీలుస్తాయ్. రొదపెట్టి మనసు మనసులో లేకుండా చేస్తయ్యి. మనుషుల్తో — బుద్ధి జ్ఞానం వున్న మనుషుల్తో కూడా — ఆడుకుంటాయ్. మనిషికి వెర్రెత్తిస్తాయ్. ఆడ్ని రాక్షసుడ్ని చేస్తాయ్. హత్యలు చేయిస్తాయ్. మంచీ చెడూ వుండదనలుండదు. నిజం !

'వచ్చావా తమ్ముడూ' — పలకరించింది దాలమ్మ. రామన్న నవ్వాడు.

'అబ్బాయా ! నీ కోసమని మీ మావావాళ్ళు వచ్చారే. కనపళ్ళా ?' అనడిగింది దాలమ్మ.

'నిన్నేరా రాముడూ! మాట్టాడవేంటి ? అళ్ళు కనపడలేదా ?' — కంగారు.

'కనపడ్డారులే' అన్నాడు రామన్న.

'మరేరీ ? అళ్ళు ఎక్కడయ్యా ?'

'బాగా తాగి చెరువుగట్టుమీద బుర్రలు బద్దలుగొట్టుకుని పడివున్నారులే.'

'ఓరి దేవుడో! నేనేంజెయ్యనురో !' దాలమ్మ రాగాలు తీసింది.

'ఇంకా అట్టాగే నుంచున్నావే ? పద పద!' అని తగులుకుంది పొన్నమ్మ.

'ఎక్కడికి పదా ?' రామన్న అనగా —

'అక్కడికే. అళ్ళట్టా కొట్టుకుపడివుంటే వూరుకుంటావా ? తీసుకొచ్చి ఆస్పటల్లో జేర్పు—'

'ఈ తాగుడు న కొంప ముంచిందిరో దేవుడో. తమ్ముడూ నువ్వే నన్ను కాపాడాలి. పద నాయనా! ఆ మనిషిని తీసుకొచ్చుకుందాం. రా బాబూ' బ్రతిమాలింది దాలమ్మ. పద పదమని పోరింది పొన్నమ్మ. అసల్సంగతాళ్ళకేందెల్సు ?

అయ్యిందేదో అయ్యింది. నరెనని కర్ర తీసుకుని బయలుదేరాడు రామన్న. అతనివెనకే దాలమ్మ, ఆ వెనకే పొన్నమ్మ — 'ఓ ఎంకయ్యన్నయ్యో! రావయ్య తమ్ముడో, లేండి లేండి. రాండి' అని అరుస్తూ. బురదగుంటల్లోంచి దోమలు జయ్యిన లేచి వాల్తున్నాయి. వాలి పీకుతున్నాయి. అది వాటి అలవాటు. చెడు అలవాట్లూ అంతే! మనిషిని పీకి పాకాన పెడతాయి. మానవత్వాన్ని పీల్చి నరరూప రాక్షసుడ్ని చేస్తాయి. వీట్నే చంపాలి. అందుకు ఎంతో కష్టపడాలి.